# Vaartha Today

# మేనిఫెస్టో....మనిఫెస్టో

- ప్రధాన పార్టీల "సై "య్యాట
- ఉచితాలతో సంక్షేమ జెండా
- పథకాలతో ప్రచారం
- బహుమతులతో గాలం
- డబ్బుల పంపిణీకి రంగం
- ఓటరులో చైతన్యం
- అభ్యర్థుల్లో కలవరం





(వార్త టుడే- నిజామాబాద్ ప్రతినిధి)

ఎన్నికలు ఎప్పుడు కొత్తనే. ఐదేళ్లు దీర్ఘ కాలమే. అంతా కాల గమనం. తరాలు మారుతాయి. పాత ఓటర్లు పోతారు. కొత్త ఓటర్లు వస్తారు. పరిస్థితులు మారుతుంటాయి.ఓటరు నాడి మారుతోంది. అందుకే పార్టీలకు ఓటరంటే భయం. ఓటరు మహాశయులను ప్రసన్నం చేసుకోవడం ఆషామాషీ కాదు. ఆకర్షించడానికి ఉచిత హామీల మేనిఫెస్టో తెస్తారు. రహస్యంగా మనీఫెస్టో అమలు చేస్తారు. ఒకప్పుడు ఇది అభ్యర్థులకు అనుకూల ఫలితాలను ఇచ్చేది. కానీ ఇప్పుడు అదేమంతా ప్రభావం చూపడం లేదు. ఓ తంతుగా మారిందంతే. ఎవరు అవునన్నా కాదన్నా ఇదే నిజం. సాంకేతిక యుగంలో ఓటరు చైతన్యం అయ్యాడు. అన్ని పార్టీలు చెప్పింది వింటున్నాడు. అన్ని పార్టీలు ఇచ్చింది తీసుకుంటున్నాడు. చివరికి తాను చేయాల్సింది చేస్తున్నాడు. విద్యావంతుడిగా తన మార్క్ చూపిస్తున్నాడు. అప్పటి నిరక్షరాస్య ఓటర్లకు, ఇప్పటి అక్షరాస్య ఓటర్లకు తేడా స్పష్టంగా కనిపిస్తుంది. ఏ పార్టీవారు అడిగితే ఆ పార్టీకి ఓటేస్తామని చెబుతున్నారు. అన్ని పార్టీలతో ఇలాగే అంటున్నారు. అన్ని పార్టీల బహుమతులు, తాయిలాలు, నగదు తీసుకుంటున్నారు. అదేంటటే అవి మా పైసలే కదా, మా నుంచి దొచుకున్నవవే కదానని గమ్మత్తుగా సమాధానం ఇస్తున్నారు. అందుకే పార్టీల అభ్యర్థుల్లో వణుకు పుడుతుంది. రూ.పదుల కోట్లు ఖర్చుపెట్టిన ఫలితం ఉండదని ఆందోళన చెందుతున్నారు. 2018 ఎన్నికలకు ఇప్పటి 2023 ఎన్నికల నాటికి విద్యావంతులైన ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. అందుకే సర్వేలకు సైతం ఓటర్ నాడి పక్కగా అందడం లేదు. సర్వేలు పలు రకాలుగా వస్తున్నాయి. ఓ సంస్థ సర్వేకు ఇంకో సంస్థ సర్వే పొంతన ఉండడం లేదు. ఓవైపు స్వంత పెయిడ్ సర్వేలతో ఓటర్లను పార్టీలు తప్పుదోవ పట్టించాలని చూస్తే, మరోవైపు ఓటరు ఇంకోలా పార్టీలను తికమక చేస్తున్నాడు.

## ఏసీబి వలలో ఏవో

(వార్త టుడే - నిజామాబాద్ ప్రతినిధి)



ఫర్టిలైజర్ దుకాణదారుని నుంచి లంచం తీసు కుంటూ ఓ వ్యవసా యాధికారి ఏసీబికి చిక్కాడు. వివరాల్లోకి వెళ్తే....బిచ్కుంద మండ ల కేంద్రంలో గంగాధర్ అనే వ్యక్తి వ్యవసాయ పురుగు మందుల దుకాణం నిర్వహిస్తున్నాడు. ఈ మధ్య వ్యవసాయ అధికారులు ఆ షాపులో ఆకస్మిక తనిఖీలు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా దుకాణం నిర్వహిస్తున్నారని సీజ్ చేయొద్దంటే, లంచం ఇవ్వాలని బిచ్కుంద మండల వ్యవసాయ అధికారి పోచయ్య లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు గంగాధర్, నిజామాబాద్ రేంజ్ ఏసీబి డీఎస్పీ ఆనంద్ ను సంప్రదించాడు. ఏసీబి అధికారుల సూచనల మేరకు గంగాధర్ ను తెలివిగా పోచయ్యను నమ్మించాడు. మధ్యవర్తి ద్వారా పోచయ్య డబ్బులు తీసుకుంటుండగా ఏసీబి అధికారుల రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## అరవింద సమేత

- బోధన్ లో యువశక్తి విజయ సంకల్ప సభ
- హాజరైన ఎంపి అరవింద్
- అమిత్ షా అండతో ముందుకెళ్ళండి
- బిజెపి మ్యానిఫెస్టో ఇంటింటికీ చేరాలి
- కేసులు పెట్టే షకీలోద్దు
- బిజెపి రాకుంటే ఎన్ఎస్ఎఫ్ భూములు పోతాయ్
- భూములమ్మి డబ్బులు కడతారు
- సుప్రీం కోర్టుకు రాష్ట్రం ఒప్పుకుంది
- షుగర్ ఫ్యాక్టరీలు తెరుస్తాం



(వార్త టుడే- నిజామాబాద్ ప్రతినిధి)

## రూరల్ బరిలో..
# గెలుపు ఎవరిది..?

- రాజకీయ చదరంగంలో నిలిచేదేవరు...?
- బీఆర్ఎస్ పార్టీ స్కెచ్ ఎంటి..?
- బలపడుతున్న కాంగ్రెస్ పార్టీ..!
- బిజెపి రూరల్ లో ఈసారైనా ఎత్తుగడలు వేసినా..!
- పోటాపోటీగా ప్రచారాలు కొనసాగిస్తున్న వివిధ పార్టీలు
- ఓటరు నాడీ పట్టుకోలేక తలలు పట్టుకుంటున్న అభ్యర్థులు..!








(వార్త టుడే ఇందల్వాయి) ఇందల్వాయి మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో ఎన్నికల ప్రచారాలు హోరెత్తుతున్నాయి, దీంతో ఎన్నికల పర్వం రసవత్తరంగా కొనసాగుతుంది,నిజామాబాద్ రూరల్ భరిలో గెలుపే వారిది..? అనే సందిగ్ధం నెలకొంది, మరోపక్క అధికార బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్దన్ రెండు పర్యాయాలుగా పది సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా కొనసాగారు,తన పార్టీ సొంత నాయకులకే ప్రభుత్వ సంక్షేమ పతకాలు ఇవ్వడంతో విమర్శలు వెల్లువెత్తున్నాయి,,దీంతో ఈ సారి కొత్త వారికి అవకాశం ఇవ్వాలని సంకల్పంతో ప్రజలు ఉన్నట్లు తెలుస్తోంది,ఇదే కొనసాగితే ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ భూపతి రెడ్డి రెండు సార్లు కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు, దీంతో ప్రజలలో సానుభూతి పొందే అవకాశాలు వున్నాయని పార్టీ నాయకులు ధీమాతో ప్రచారంలో దూసుకు పోతున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ బలపడే అవకాశాలు మెండుగా ఉన్నాయని నాయకులు చర్చించుకుంటున్నారు, అలాగే నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ భూపతి రెడ్డికి అండగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మంగళవారం దర్పల్లి బారీ బహిరంగ సభకు వస్తుండటంతో కాంగ్రెస్ పార్టీ నాయకులలో కార్యకర్తలలో తన ప్రసంగంతో జోష్ నింపే అవకాశాలు వున్నాయి, మరో పక్క బిజెపి పార్టీ అభ్యర్థి దినేష్ కుమార్ బీఅర్ఎస్ పార్టీనీ వీడి బిజెపి పార్టీలో చేరడంతో ఆందోళనకరన పరిస్థితి నెలకొంది, దీంతో బిజెపి పార్టికి అనుకున్నంత ఆధారణ లేదని అక్కడక్కడ ప్రజలు చర్చించుకుంటున్నారు, ఇలాగైతే ఓట్లు చీలిపోయి కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారనుందని కాంగ్రెస్ నాయకులు అనుకుంటున్నారు, ఓటరు నాడీపట్టుకోలేక తలలు పట్టుకుంటున్న వివిధ పార్టీల అభ్యర్థులు, ఎవరు ఏ పార్టీనీ వీడి ఏ పార్టీలలో ఏ క్షణంలో చేరుతారోనని అభ్యర్థులలో గుబులు మొదలైంది,దీంతో వివిధ పార్టీల అభ్యర్థులు వ్యూహ రచనలు చేస్తూ కార్యకర్తలను కాపాడుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు, ఫలితాల అనంతరం ఈ ఎన్నిక రూరల్ బరిలో ఎవరిని విజేతగా వరిస్తుందో వేచి చూడాల్సిందే.

# ఆహారంలో "కల్తీ" అధికారి

- లంచాలు ఇవ్వాల్సిందే
- పాలు, పెరుగు, నెయ్యి వదలడు
- అవినీతికి ఫోన్ పే, గూగుల్ పే వాడకం
- వ్యాపారులపై దర్జాగా జులుం
- శాఖపై పర్యవేక్షణ కరవు
- కల్తీలపై కట్టడి వట్టిదే
- వినియోగదారుల ప్రాణాలకు ముప్పు



(వార్త టుడే- నిజామాబాద్ ప్రతినిధి )

చట్టాలెన్ని చేసినా...హెచ్చరికలు పంపినా... చర్యలెన్ని తీసుకున్నా... ఏసిబి దాడులు జరిపినా... ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి తగ్గడం లేదు. కొందరు ప్రభుత్వోద్యోగులు యదేచ్ఛగా అవినీతికి పాల్పడుతున్నారు. బహిరంగంగా నగదు, వస్తు రూపేనా లంచాలు డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలోని ఆహార కల్తీ నియంత్రణ శాఖకు చెందిన ఓ ఉద్యోగి, విచ్చలవిడిగా చేస్తున్న అవినీతే దీనికి ప్రత్యక్ష నిదర్శనం. జిల్లాలోని ఆహార కల్తీ నియంత్రణ శాఖ అవినీతికి అడ్డగా మారింది. కొందరు ఉద్యోగులు యదేచ్ఛగా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. బాధ్యతలను గాలికొదిలి, అక్రమ వసూళ్ల వేటలో పడుతున్నారు. పెద్ద వ్యాపారుల నుంచి నెలవారి మామూలు వసూలు చేస్తున్నారు. చిరు వ్యాపారులను సైతం వేధిస్తున్నారు. నెలవారీగా వచ్చే లంచాలపైనే వీరు దృష్టి సారిస్తున్నారు. వాటాలు వేసి అందరూ పంచుకుంటున్నారు. అడిగేవారే కరువవడంతో, వీరి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. ముఖ్యంగా ఆహార కల్తీ నియంత్రణ శాఖలోని ఓ ఉద్యోగి అవినీతి హద్దులు దాటుతోంది. నిబంధనల పేరిట వ్యాపారులను పెడుతున్నాడు. లోసుగులు వెతికి దారికి తెచ్చుకుంటున్నాడు. కేసులు జరగకుండా ఉండాలంటే, డబ్బులు ఇవ్వాల్సిందేనని కండిషన్ పెడుతున్నారు. అవినీతి డబ్బులకు తోడు, సదరు వ్యాపారి తన దుకాణంలోని వస్తువులను సైతం నెలవారీగా ఉచితంగా ఇవ్వాలని కండిషన్ అప్లై చేస్తున్నాడు. బెదిరించిన అనంతరం అవినీతి రూపంలో పాలు, పెరుగు, నెయ్యి సైతం తీసుకెళుతున్నాడు అంటే ఈ అవినీతి అధికారి ఎంత బలితెగించాడో అర్థం చేసుకోవచ్చు.




భారతీయ జనతా పార్టీ - నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం